క్లుప్తంగా

ఉద్యోగ విరమణ సహజం



మల్హర్: ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అన్నారు. పీఆర్‌ఏఈ అశోక్ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం మండలంలో తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, సినీయర్ అసిస్టెంట్ మూర్తిసాగర్, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



మల్హర్: నేషనల్ మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పెద్దపల్లి జిల్లా ఆర్‌కే గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

నేడు సన్నాహక సమావేశం

మల్హర్: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాడిచర్లలో నేడు (మంగళవారం) బీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సమావేశానికి మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ హాజరు కానున్నట్లు వెల్లడించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక తరలించకుండా గోతులు



మొగుళ్లపల్లి: ఇసుకను అక్రమంగా తరలించకుండా రోడ్డుకు అడ్డంగా అధికారులు జేసీబీతో పెద్ద గోతులు తవ్వించారు. మండలంలోని ఇస్సిపేట గ్రామ శివారులోని వాగు, వేములపల్లి వాగు సమీపాన సోమవారం ఎస్సై అశోక్, ఆర్‌ఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జేసీబీతో పెద్ద పెద్ద గోతులు తవ్వించారు. మండల పరిధిలోని వాగుల నుంచి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక తరలిపోకుండా రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్, ఆర్‌ఐ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలు..



చిట్యాల: మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో కొంతమంది జేసీబీ సహాయంతో గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. కొంత కాలంగా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. 30ఫీట్ల లోతుతో జేసీబీ సహాయంతో రాత్రి, పగలు అనే తేడా లేకుండా మట్టిని తీసి ట్రా క్టర్, టిప్పర్‌లలో తరలిస్తున్నారు. గతంలో అధి కారులకు చెప్పినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ తవ్వకాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎగిసిపడిన మంటలు

వాజేడు: మండల పరిధిలోని వాజేడు, జగన్నాథపురం గ్రామాల మధ్య పొలాల సమీపంలో ఎగిసిపడి మంటలు అంటుకున్నా యి. రహదారి పక్కన ఉన్న పొదలకు మంటలు వ్యాపించా యి. అదే విధగా జంగాలపల్లి గ్రామ సమీపంలో జగన్నాథపురం వెళ్లే రహదారిలో అడవిలో మంటలు అంటుకున్నాయి.

అభివృద్ధి చేసి చూపిస్తాం..

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. లోడింగ్ అన్ లోడింగ్ బొగ్గు (కాంటా) కార్మికులు 370 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపీ ఎన్నికల్లో గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కష్టపడ్డ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని హామీచ్చారు.

కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి

లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని లోడింగ్ అన్ లోడింగ్ యూనియన్ అధ్యక్షుడు బెంబడి విజయ్‌కుమార్ కోరారు. దినసరి కూలి రాక పోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టతరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుపఅనిల్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పార్టీ నాయకులు బడితెల స్వామి, పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



రేగొండ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రేగొండ: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో రేగొండ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలంలోని లింగాల, పొనగల్లు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి, కోటంచ ఉత్సవ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఎంపీటీసీలు ప్రతాప్‌రెడ్డి, గోపాల్, మాజీ సర్పంచులు శ్రీనివాసరావు, నరేష్, రమణారెడ్డి, తిరుపతి నాయకులు ఉమేష్‌గౌడ్, కిష్టయ్య, పున్నం రవి, మైస భిక్షపతి, బాబురావు, బండారి దేవేందర్, వావిలాల రమేష్, వినోద్, గండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చిట్యాల: మండలంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన సారయ్య, తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని సురేందర్, బోనగాని వరలక్ష్మీ, గాంధీనగర్‌కు చెందిన రాజు మృతి చెందగా వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కోమురయ్య, జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు



పలిమెల: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

పలిమెల: వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలో నీటి ఎద్దడి రాకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీరు సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేట్టాలని, అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయిరాం, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, మదన్‌కుమార్, వినయ్‌కృష్ణ, సల్మాన్, పీటర్ పాల్, రాంబాబు పాల్గొన్నారు.

కాటారం: వేసవి కాలం నేపథ్యంలో మండలంలో నీటి ఎద్దడి లేకుండా పూర్తి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు ఎంపీడీఓ బాబు సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నీటి ఎద్దడిపై, నివారణ చర్యలపై చర్చించారు. నీటి ఎద్దడిపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి



కూలీలకు అవగాహన కల్పిస్తున్న రాజు

మల్హర్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో చేపట్టే ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మల్లారం కార్యాదర్శి చేలకల రాజు అన్నారు. మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీటీసీ ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఉపాధి పనులపై కూలీలకు రాజు అవగాహన కల్పించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి పనులను అందించడం జరుగుతుందన్నారు. కూలిని రూ.272 నుంచి రూ.300కు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేకల రాజయ్య, కొమ్మ రాజేశ్వర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, కారోబార్ శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు



మొగుళ్లపల్లి: కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై అశోక్



టేకుమట్ల: అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై

మొగుళ్లపల్లి: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి చట్ట వ్యతిరేకమైన చర్యలు జరగకుండా ముందస్తుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నటువంటి రౌడీ షీటర్‌లను తహసీల్దార్ ఎదుట బైండోవైర్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

టేకుమట్ల: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని ఏఎస్సై అమరేందర్‌రెడ్డి అన్నారు. ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం ఏఎస్సై అమరేందర్‌రెడ్డి మండలంలోని రౌడీ షీటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కడ్ అమలులో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, గొడవలు, దాడులు చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లోని కూడల్లో గుంపులు, గుంపులుగా ఉండకూడదని సూచించారు. అనంతరం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

కూటి కోసం..



రేగొండ(కొత్తపల్లిగోరి): కూటి కోసం కోటి విద్యలు అన్నారు పెద్దలు. ఈ ఫొటో చూస్తే అది నిజమనిపించక మానదు. అందరిలానే చదువుకుని.. తోటి పిల్లలతో ఆడుకోవాల్సిన ఈ బాలిక ఇలా ప్రమాదకర విన్యాసాలు చేసి ఔరా అనిపించింది. సోమవారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ఓ కుటుంబం పొట్ట కూటి కోసం సర్కస్ ఫీట్లు చేసింది. జానేడు పొట్టను నింపుకోవడం కోసం ఓ చిన్నారి ప్రాణాలకు తెగించి ఒక తాడుపై పట్టు తప్పకుండా నడిచి అందరినీ ఆశ్చర్యపర్చడమే కాకుండా ప్రశంసలు కూడా అందుకుంది. పదేళ్ల బాలిక చేసిన ఈ విన్యాసాన్ని పలువురు ఆసక్తిగా తిలకించారు. కొందరు తమకు తోచిన సాయం చేశారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



గోవిందరావుపేట: తనిఖీ చేస్తున్న పస్రా ఎస్సై



వాజేడు: కారును సోదా చేస్తున్న పోలీసులు

గోవిందారావుపేట: ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై వాహనాలను పస్రా ఎస్సై కమలాకర్ తనిఖీలు చేశారు. కార్లు, జీపులతో పాటు పలు వాహనాలు ఆపి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పస్రా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ.. అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

వాజేడులో..

వాజేడు: మండల పరిధిలోని మండపాక వద్ద జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలను చేశారు. 163 నంబర్ జాతీయ రహదారి వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు వాహనంలోని బ్యాగులను సోదాలు చేశారు.



వెంకటాపురం(ఎం)లో..

వెంకటాపురం(ఎం): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనపత్రాలను పరిశీలించి వాహనదారుల వివరాలను అడిగి తెలుసుకునన్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకోని విచారించి వదిలేశారు. ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మహముత్తారం: కాంగ్రెస్ ప్రభుత్వం నేతకానీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని నేతకానీ యూత్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తాటిపల్లి రాజబాపునేత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నేతకాని సామాజిక వర్గానికి జనాభా ప్రతిప్రదికన ఎంపీ సీట్లు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు.

గ్యాస్ సిలిండర్ల పట్టివేత

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామంలో అక్రమంగా గ్యాస్ సిలిండ్లను నిల్వచేసి అమ్ముతున్న వ్యాపారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జిల్లా సివిల్ సప్‌లై ఆఫీసర్స్ బి.రాంపతి, డిప్యూటీ తహసీల్దార్ ఎం.నితీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్వాయిలో అలుగం వెంకటేశ్వర్లు సాయిరాం కిరాణం షాపులో గ్యాస్ సిలిండర్లు నిల్వచేసి అధికలాభాలకు అమ్ముతున్నట్లు పక్కా సమాచారం మేరకు అతని ఇంట్లో సోదాలు నిర్వహించామన్నారు. 16 సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసి ఉండడంతో వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఇందులో 10 ఫుల్ సిలిండర్లు, 6 ఖాళీవి అని పేర్కొన్నారు.

తల్లిదండ్రులకు అండగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

వాజేడు: యువత చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు అండగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని బిజినేపల్లి గ్రామంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్, సివిల్ రైట్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. గంజాయి, గుడుంబా లాంటి మత్తు పదార్థాలను విక్రయించొద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విప్లవ సంఘాలకు దూరంగా ఉండాలన్నారు. వన్య ప్రాణుల కోసం ఉచ్చులు, విద్యుత్ పెట్టి ప్రమాదాలకు కారణం కావద్దని అలా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

రూ.3 లక్షల మేర నష్టం



అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇల్లు

కాటారం: నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైన ఘటన కాటారం మండలం కొత్తపల్లి తండాలో సోమవారం చోటుచేసుకొంది. ఆజ్మీర సరోజన ఉదయం ఇంట్లో దేవుడి పూజలో భాగంగా దీపం పెట్టి పనులకు వెళ్లింది. ప్రమాదవశాత్తు దీపం ద్వారా ఇంటికి నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టు పక్కల వారు సరోజనకు సమాచారం అందించి మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. మంటలు పెద్దఎత్తున చెలరేగడంతో కొంత సమయానికి అదుపులోకి వచ్చాయి. అప్పటికే ఇంట్లో నిల్వ ఉన్న రూ.60వేల నగదుతో పాటు వంట, ఇతర సామగ్రి, ఇళ్లు కొంత భాగం మంటల్లో కాలిపోయింది. అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితురాలు సరోజన తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. 25 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, పోచన్న, చింతకింది రాజు, ఓదేలు, శంకర్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో మత పెద్దలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలకు కాళేశ్వరం మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంతమోహన్‌రెడ్డి దంపతులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. సోమవారం కాళేశ్వరంలోని మజీద్‌–ఏ–ఇబ్రహీం, జమా మసీద్‌ల్లో ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం అన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసదీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎగ్బాల్, అమీన్, జానీ, హుస్సేన్, ఇబ్రహీం,మగ్బూల్, ఫరీద్, జమీల్, నిసార్, శఫీక్, సమద్, ముస్తాక్, బబ్లూ, హమీద్, దీన్‌మహ్మద్, ఇమ్రాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక



చిట్యాల: వర్షిత్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్లు

టేకుమట్ల: ఇటీవల నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలు ఆదివారం విడుదల కాగా మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన జె.వ్యోం అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మియాపురం హరీష్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమష్టి కృషితో వరుసగా ఐదు సంవత్సరాలుగా జవహర్ నవోదయ విద్యాలయానికి పాఠశాల విద్యార్థులు అర్హత సాధిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంపికైన వ్యోంను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

చిట్యాల మండలం ఒడితలలో..

చిట్యాల: మండలంలోని ఒడితల గ్రామంలోని వివేకనంద పబ్లిక్ స్కూల్‌కు చెందిన కట్టికోళ్ల వర్షిత్ అనే విద్యార్థి నవోదయ సీటుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గోళ్ల సతీష్, ఉయ్యాల శ్రీధర్ సోమవారం తెలిపారు. ఈ మేరకు వర్షిత్‌ను అభినందించారు.

బలరాం నాయక్ గెలుపునకు కృషి చేయాలి



ప్రచారం చేస్తున్న రఘు

ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ప్రజలంతా కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. సోమవారం మండలంలోని దొడ్ల కొత్తూరుగ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పెద్దల సహకారంతో పోలీసు, ఫారెస్ట్ అధికారుల సహకారంతో కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వాడలకు కూడా మంచినీళ్లు అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. మూడు నెలల కాలంలోనే రూ.300 కోట్లతో నియోజకవర్గంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, చేల వినయ్ కుమార్, ముద్రబోయిన రఘు, సరికొప్పుల శ్రీనివాస్, సర్దార్ పాషా, పాపారావు, రవీందర్, కోగిలాల రాజు, అన్వర్ పాషా, లక్ష్మయ్య ప్రజలు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ చిన్న

ఏటూరునాగారం: సమాజంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోషల్, సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్న మాట్లాడుతూ.. సమాజంలో చదువుతోపాటు అన్ని విషయాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని వివిధ పోటీ పరీక్షలలో విద్యార్థులు రాణించాలంటే అన్ని సబ్జెక్టుల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతియ విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీందర్, కళాశాల అకాడమి కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి, లెక్చరర్లు వెంకటయ్య, రమేష్, విజయలక్ష్మీ, రమేష్ కుమార్, రేణుక, కనీస్ ఫా తిమా, జ్యోతి, నవీన్, సంపత్ ఉన్నారు.